## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

కొడంగల్ రూరల్, ఆగస్టు 9 (ప్రభాత వార్త): యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో జెండా ఆవిష్కరణతో స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశం, భాస్కర్, కృష్ణంరాజు, మల్లేష్, రామకృష్ణ, హర్షవర్ధన్, హరికృష్ణ, శ్రీకాంత్, శ్రావణ్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కృష్ణంరాజు తదితరులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు, ఆగస్టు 9, (ప్రభాతవార్త) : పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే నాలుగు గ్యారంటీలను అమలు చేశామన్నారు. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేశారని ఆ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

కొందుర్గు గ్రామ పంచాయతీ పరిధిలోని త్రిశక్తి వెంచర్‌లో పంచాయతీకి కేటాయించిన ఖాళీ స్థలంలో శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మీమ అనురాధ, ఎంపీఓ లాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, సయ్యద్ సాధిక్, అంజిరెడ్డి, కావలి యాదయ్య, రాములుగౌడ్, బోయ కృష్ణయ్య, బోరిగ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



మర్పల్లి బస్టాండ్

## అధ్వాన్న స్థితిలో మర్పల్లి బస్టాండ్

### నిలువ నీడ లేదు.. కూర్చునే చోటు లేదు

**మర్పల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ పూర్తిగా ఆధ్వానవగా మారింది. చెత్తాచెదారంతో పశువులకు నిలయంగా మారింది. దీనిని బస్టాండ్ అంటారో మరి ఏమని పిలుస్తారో అర్థం కావడం లేదని ప్రయాణికులు అంటున్నారు. మర్పల్లి తాలుకా కేంద్రంగా మారినప్పుడు నిర్మించిన బస్టాండ్‌ను అధికారులు గాలికి వదిలేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యాలు లేక పూర్తిగా శిథిలమై, నిలువ నీడలేకా, కూర్చుందామంటే చోటు లేకపోవడంతో, అసలు బస్టాండ్‌లోకి బస్సులు కూడా వెళ్లాకపోవడంతో ప్రయాణికులకు రోడే బస్టాండ్‌గా మారింది. బస్సు రాకపోకల కోసం ప్రయాణికులు ఎండైన, వానైన రోడ్డు పక్కన నిలిసి బస్సుల రాకపోకల కోసం ఎదురు చూడవలసి వస్తుంది. వర్షంలో బస్సు వచ్చిన తడుస్తూనే ఎక్కవలసిన దుస్థితి ఏర్పడిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధాయం తప్ప ప్రయాణికుల సౌకర్యాలు పట్టవా అని వారు ప్రశ్నిస్తున్నారు మర్పల్లి మండల కేంద్రం నుండి రోజువందలాది మంది ప్రయానికులు నగరాలకు వివిద గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడికి వికారాబాద్, తాండూర్, హైదరాబాద్, జహీరాబాద్, సంగారెడ్డి, డిపోలకు చెందిన బస్సులు వచ్చిపోతుంటాయి. ఇక్కడి నుండి జహీరాబాద్, సంగార్డె, వికారాబాద్, హైదరాబాద్, నగరాలకు రోజు వ్యాపారవేతలు, విద్యార్థులు, ప్రయాణికు వందలాది సంక్యలో వచ్చిపోతుంటారు. కనీసం గ్రామాల్లో బస్సు షెల్టర్ ఉన్న మండల కేంద్రంలో కనీసం కూర్చోవడానికి నిలువడానికి షెల్టర్ లేకపోవడంతో వ్యాపార దుకాణాల ముందు బస్సుల రాకపోకల కోసం వేసి ఉండవలసి వస్తుందని వారు అంటున్నారు ఎందరో నాయకులు, అధికారులు మారుతున్న మర్పల్లి బస్టాండ్ దుస్థితి మాత్రం మారడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బస్టాండ్ స్థలం పక్కలో చిరు వ్యాపారుల డబ్బులు అడావుడిగా తొలగించి లాభాలకోసం టెండర్లు పిలువడం తప్ప ప్రయాణికుల సౌకర్యాలు కాస్తయిన పట్టవాఅని ప్రయాణికులు అంటున్నారు.

### అరకోర బస్సులతో అవస్థలు

మర్పల్లి మండల కేంద్రానికి సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడంతో నగరాల నుండి రావాలన్న పోవాలన్న మంల ప్రజలు పలు ఇబ్బందుకు గురవుతున్నారు పగరాలనుండి రోజు 100 మందివరకు ఉద్యోగస్తులు రాకపోకలు సాగిస్తుంటారు సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ పలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు సరైన రవాణ సౌకర్యాలు లేకపోవడంతో 10 కిలోమీటర్లకు 40నుండి 50 రుపాయలు ప్రైవేట్ వాహదారులు వసులు చేస్తున్నారని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు పైలెట్ ప్రాజెక్టు సర్వే : కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవటానికి భూముల సర్వేను పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహించి కెఎంఎల్ మ్యాప్ (గూగుల్) లో పొందుపర్చాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో భూముల సర్వేపై అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఖచ్చితమైన ప్రమాణాలతో జిల్లాలోని నిషేధి భూములు ,రక్షణశాఖ, అటవీశాఖ, సీలింగ్ భూములు, అసైన్డ్‌భూములు, కేంద్ర, రాష్ట్రసంస్థలకు సంబంధించిన భూములను సర్వేచేసి ఎలాంటి పొరపాట్లు లేకుండ పక్కాగా సర్వే నిర్వహించి ఆ భూముల వివరాలను సాంకేతికంగ కిహోల్ మార్కప్ లాంగ్వేజ్ మ్యాప్ (కెఎంఎల్) గూగుల్‌లో త్వరగా పొందుపర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌లో భాగంగ లేఅవుట్ల రెగ్యులైజేషన్ బిల్డింగ్ పర్మిషన్స్ టిజి ఐపాస్ ద్వారా ధరఖాస్తులు చేసుకున్న వారికి కెఎంఎల్ మ్యాప్‌లో సూచించబడిన భూములు వివరాల ప్రకారం అనుమతి ఇవ్వటానికి సులభం అవుతుందన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో శాశ్వత రికార్డులు సిద్ధం చేసి భద్రపర్చాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఆర్డీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి..కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ఈ నెల 15వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో స్వాతంత్ర్యదినోత్సవ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగ నిర్వహించాలని దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవవందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. త్రాగునీరు ఏర్పాటు, పారిశుద్యంకు చర్యలు, గౌరవ అథితి ప్రసంగం, విద్యార్థుల సాంస్కృతిక ఏర్పాట్లు, మెడికల్ టీమ్ ఏర్పాటు, విద్యుత్ నిరంతర సరఫరా, ఉత్తమ సేవలు అందించే వారికి ప్రశంసపత్రాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, ప్రోటోకాల్ నిబంధనలు పాటించేలా చూడాలని, పలు అంశాలపై, ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ గౌతమ్ సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్త, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పచ్ఛదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## కలెక్టర్ శశాంక్

**శంషాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త** గ్రామాలు పట్టణాల్లో పచ్చదనం పెరిగి ఆహ్లాదకరంగా మారితేనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలుగుతారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో ఉన్న రిజర్వు ఫారెస్ట్‌లో శుక్రవారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం వాటిని పెంచడం తన వంతు బాధ్యతగా భావించాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే పని అయిపోతుందని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. పచ్చని మొక్కలతో మంచి ఆక్సిజన్ లభిస్తుందని మంచి ఆక్సిజన్ లభిస్తే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండగలుగుతారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటి ముందు పచ్చని మొక్కలు పెంచుకోవాలని గతంలో మాదిరిగా ఎక్కడ చూసినా పచ్చదనం కనిపిస్తే సకాలంలో వర్షాలు కురిసి పంటలు కూడా మంచిగా పండే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని చాలెంజ్‌గా తీసుకుని నిర్వహిస్తుందని ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్‌పార్టీ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి నీరటి తన్విరాజు ముదిరాజ్ దవణాకర్‌గౌడ్ దండు ఇస్తారి దేవరకొండ రమేష్ యాదవ్ ప్రభుసాగర్ హీరేకార్ శివాజీ పొగాకు రాంగోపాల్ బిక్షపతి రాము నాయక్ రవి నాయక్ శ్రీకాంత్‌గౌడ్ రెవెన్యూ అటవీశాఖ అదికారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అధికారులు

## మొక్కలు నాటి సంరక్షించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త

**మేడ్చల్‌లో మేడ్చల్, ఆగస్టు 9. ప్రభాతవార్త :** మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్త అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపల్ 14వ వార్డులోని ఐటిఐ ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి 1020 మొక్కలు నాటి హార్వెస్టింగ్ పిట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించినప్పుడే పచ్చదనం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఉమా నాగరాజు, కౌడె మహేష్, కమిషనర్ నాగిరెడ్డి, ఐటిఐ ప్రిన్సిపల్ హనుమాన్ నాయక్, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు మేలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** మొక్కలను నాటినట్లయితే ప్రకృతిని కాపాడిన వారమవుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మండలం ఘట్ కొండాపూర్ ,అనంతగిరి అటవీ పరిసరాల్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, వికారాబాద్ జిల్లా స్వచ్ఛదనం-పచ్చదనం ప్రత్యేక అధికారి శ్రీధర్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద మొత్తంలో చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోపడుతుందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జైదుపల్లి పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ తమ భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటారని అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్, కలెక్టర్‌లు అధికారులతో కలిసి అటవీ ప్రాంతంలోని హిల్ వ్యూ పాయింట్ నుండి అటవీ అందాలను తిలకించారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డివైఎస్ఓ హనుమంత రావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ, జిల్లా సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అబ్కారీ అటవీ శాఖ అధికారులు, జైదుపల్లి పాఠశాల బాల, బాలికలు ఉన్నారు.

## కొత్తూర్ పచ్చబడాలి : ఎమ్మెల్యే

**కొత్తూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కొత్తూర్ పచ్చబడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని గోపాల్‌రెడ్డి వెంచర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్ర మంలో శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్‌పర్సన్‌తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కొత్తూర్ పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల పొల్యూషన్ ఎక్కువగా ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆకుపచ్చ కొత్తూర్‌గా మార్చాలని అన్నారు. రోడ్లపై, ఇండ్ల వద్ద వెంచర్లలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. పరిశుభ్రత, పచ్చదనం రెండింటిని మిళితం చేసి కొత్తూర్ మున్సిపాలిటీని పరిశుభ్రంగా మార్చేందుకు కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్‌గౌడ్, కర్రోళ్ల రాజశేఖర్‌రెడ్డి, చిలకమర్రి నరసింహ, నరసింహగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ అన్నారు.



మేడ్చల్ మున్సిపాలిటీలో మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ రాధికా గుప్త



మొక్కలు నాటుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్, విద్యార్థులు, అధికారులు



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్న నాయకులు

# ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువే మూలం

## సంస్కృతి, సంస్కారాలతో పాటు స్వాభిమానంతో బ్రతకాలి : కలెక్టర్ ప్రతీక్ జైన్



ఆదివాసీల జెండాను ఎగురవేస్తున్న జిల్లా కలెక్టర్

**పెద్దేముల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** సమాజంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మూలమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పెద్దేముల్ మండలం చైతన్య నగర్‌లో అంబెద్కర్ విగ్రహనికి, కొమరం భీమ్, చెంచులక్ష్మి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆదివాసీల ఆకుపచ్చ జెండాను కలెక్టర్ ఎగురవేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ చదువు ద్వారానే ఎంతటి స్థాయినైన అధిగమించవచ్చని నిరూపించిన బాబాసాహెబ్ అంబెద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ముందు చూపుతోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి అణగారిన ప్రజల ఎదుగుదలకు అంబెద్కర్ కృషిచేసారని గుర్తుచేశారు. బడీడు పిల్లలందరు పాఠశాలకు వెళ్ళె విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సమాజంలో సంస్కృతి, సంస్కారాలతో పాటు స్వాభిమానంతో బ్రతకాలని అన్నారు. కష్టాలు ఎన్ని ఉన్న వాటిని అధిగమిస్తు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటికి విద్యుత్, మంచినీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణానికి ఇంటింటి సర్వే నిర్వహించి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోడు భూముల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కార దిశగా కృషిచేస్తానని అన్నారు. విప్ప చెట్లు కల్పవృక్షం లాంటివని ఆసక్తి ఉన్న రైతులు ముందుకు రావాలని అన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కృషిచేస్తున్న ఉపాధ్యాయులను, సంఘ నాయకులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన పాటలు, చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధికారి కమలాకర్‌రెడ్డి, డిహెచ్ఎంఓ పల్వాన్ కుమార్, డిఎల్‌పిఓ శంకర్ నాయక్, తహసిల్దార్ కిషన్, యంపిడిఓ జర్నప్ప, మైన్స్ ఏడి సత్యనారాయణ, ఎంపిఓ రతన్‌సింగ్, ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకులు అంజయ్య, హన్మంతు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా చిన్నారుల నృత్యం

## ముదిరాజ్‌లను బిసి ఏ లోకి మార్చాలంటూ ధర్నా

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ముదిరాజ్‌లను బిసి డి గ్రూపు నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని, ప్రభుత్వం జారీ చేసిన జిఓ 15ప్రకారం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శామీర్‌పేట మండల ముదిరాజ్ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ముదిరాజ్ మహాసభ నాయకులు ముదిరాజ్‌ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలంటూ ధర్నా చేశారు. బిసి కమిషనర్ ద్వారా వెంటనే ముదిరాజ్‌ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి శంకర్, పలువురు ముదిరాజ్ మహాసభ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత మండల తహసీల్దార్‌కు ముదిరాజ్ మహాసభ సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

## రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్‌కు దండు ఇస్తారి వినతి

**శంషాబాద్ , ఆగస్టు 9, ప్రభాతవార్త** గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాకును శంషాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కోరారు. శుక్రవారం శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జల్లా కలెక్టర్ శశాంక్‌ను కలిసి రెవెన్యూ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంట్టున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో సమస్యలను కలెక్టర్ కు వివరించారు. విరాసత్ మొటేషన్ కుటుంబ సభ్యుల మధ్య భూపంపిణీ పరిష్కారానికి అమలు చేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని దండు ఇస్తారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్క రించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యలను తాను పరిశీలించి పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు.



## న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలి

### బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

**వికారాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని బీసీ కమిషన్ సభ్యులు ఎన్. శుభప్రద్ పటేల్ అన్నారు. జనగామలో న్యాయవాదులపై దాడికి నిరసనగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయం వద్ద వికారాబాద్ బార్ కౌన్సిల్ అద్వర్యం లో న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షకు శుభప్రద్ పటేల్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల న్యాయవాదులపై ప్రతి చిన్న విషయానికీ దాడులు జరుగుతున్నాయని, దాడుల నుంచి న్యాయవాదులకు సరైన భద్రత కావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఇందు కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమైందని, ప్రజల హక్కులను కాపాడేందుకు ప్రతి నిత్యం ప్రజల పక్షాన పోరాడే న్యాయవాదుల పై దాడి సరికాదని ఆయన తెలిపారు. అనంతరం దీక్ష చేస్తున్న న్యాయవాదులకు నిమ్మరసం ఇచ్చి దీక్షం విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కయ్యూమ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సీనియర్ న్యాయవాదులు కమల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బస్వరాజు, సంపూర్ణానంద్, యాదవ్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, నారాయణ, వసుంధర, జగన్, కిరణ్ పటేల్, రఫీ, మహేశ్వర రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




న్యాయవాదుల దీక్షలో మాట్లాడుతున్న బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్



# నేటినుంచి షాపూర్, జూకల్ మధ్య రాకపోకలు బంద్

## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణంతో రాకపోకలు నిలిపివేత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వినతి

**శంషాబాద్ , ఆగస్టు 9, ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ జూకల్ గ్రమాల మధ్యన శుక్రవారం నుంచి రాకపోకలు నిలిచి పోయ్యాయి. శంషాబాద్ (ఉందానగర్) నుంచి తిమ్మాపూర్ వెళ్లే రైలు మార్గంలో జూకల్ గేటు సమీపంలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించినందున రాకపోకలను నిలిపివేశారు. రైల్వే అండర్ పర్స్ నిర్మాణంతో కొన్ని నెలల వరకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైల్వే అదికారులు ఈ రోడ్డులో ప్రయాణించే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని శంషాబాద్ మాజీ ఎంపిపి చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ జూకల్ మాజీ సర్పంచులు పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోడూరు నరసయ్య సంబంధిత రైల్వే అధికారులను కోరారు. పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలిస్తామని ఇంజనీరింగ్ అధికారులు వారికి హామీ ఇచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**శంషాబాద్ , ఆగస్టు 9, ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని పలు గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విదు్యత్ శాఖ ఏఈ షేక్ బాషా తెలిపారు. నర్కుడ సుల్తాన్పపల్లి కేబిదొడ్డి అమ్మపల్లి కాచారం వర్దమాన్ కాలేజ్ నారాజీపూర్ చౌదర్‌గూడ కవ్వగూడ రాల్లగూడ మస్జిద్ గడ్డ మల్కారం బోటిగూడ రామంజపురం తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల మధ్యన విదు్యత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

## నేడు ఘనంగా ముఖద్వారం (ఆర్చ్) మహోత్సవం



ముస్తాబు చేసిన ఆర్చ్

**తలకొండపల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పడకల్ దేవుని పడకల్ గేట్ దగ్గర నిర్మించిన డోకురి రామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్‌రెడ్డి స్వంత నిధులతో నిర్మించిన ముఖద్వారం (ఆర్చ్) ఆదివారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లురవి, ఏఐసిసి సెక్రెటరీ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లవంశీచం దర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, పరిగి ఎమ్మెల్యే టి రామోహన్‌రెడ్డి విచ్చేయనున్నారు. కావున ప్రజలు నాయకులు భక్తులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయా ల్సిందిగా కోరుచున్నారు.

## ఏఈ నరేశ్‌కు ఘనంగా వీడ్కోలు



శాలువా కప్పి సత్కరించిన చైర్మన్ కొండల్ రెడ్డి, కమిషనర్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ ఏఈగా పనిచేసి బదిలీ అయిన నరేశ్‌ను మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి ఆక్సిజన్ పార్కులో శుక్రవారం ఏఈకి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధిలో ఏఈ నరేశ్ చేసిన సేవలు కొనియాడదగినవని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, నల్లవెల్లి లక్ష్మీశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, బి. హరిప్రసాద్‌రావు, మెట్టు బాల్ రెడ్డి పాల్గొన్నారు.

## 6వ వార్డులలో ప్రతి గల్లీని సీసీ రోడ్డుగా మార్చాం

### కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్

**కొత్తూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో ప్రతి గల్లీని సీసీ రోడ్డుగా మార్చేశామని చెప్పేందుకు ఎంతో గర్వపడుతున్నానని కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మున్సిపాలిటీలోనే ఏ వార్డుకు దక్కని ఘనత తమ వార్డుకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనత సాధించడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందించిన సహాయ సహకారాలే కారణమన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చి నిలుపుకున్నారని కొనియాడారు. మొత్తం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ఆరో వార్డును ఆదర్శ వార్డుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు పనులు పూర్తయినందున మరొక అంశంపై దృష్టి పెట్టి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 6వ వార్డు అంటేనే అభివృద్ధికి చిరునామాగా మారుస్తామన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** తూంకుంట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగ శనివారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని శామీర్‌పేట విద్యుత్ ఎఇ సురేందర్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. శనివారం తూంకుంట గ్రామ పరిధిలోని డోమౌస్, బిట్స్ కాలనీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయటం ఉంటుందన్నారు. అదే విధంగ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5వరకు తూంకుంటలోని బ్యాంక్ కాలనీ, ఎస్సీ కాలనీ, వ్యవసాయ కనెక్షన్స్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనుల కారణంగ విద్యుత్ సరఫరాకు అంతరాయంకు వినియోగదారులు సహకరించాలని ఎఇ కోరారు.



మొక్కలు నాటుతున్న మండల ప్రత్యేక అధికారి మల్లేశం, ఎంపిడివో నరసింహులు



నారపల్లి నందనవనంలో విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డి



మొక్కలు నాటుతున్న పామెన భీంభరత్



మొక్కలు నాటుతున్న ఇబ్రహీంపట్నం రేంజ్ అటవిశాఖ, మున్సిపాలిటీ అధికారులుప్రజాప్రతినధులు

# ఉమ్మడి జిల్లాలో స్వచ్ఛదనం..పచ్చదనం

**ధారూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి అధికారి మల్లేశం అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం మండల పరిధిలోని నాగ్‌సాన్ పల్లి తరిగొపుల మైలారం నాగారాం కుమ్మరిపల్లి గ్రామాలలో మొక్కలు నాటి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో నరసింహులు ఏపివో సురేష్ ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 9, ప్రభాత వార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి, సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భా గంగా శుక్రవారం మొక్కలు నాటి నీళ్ల పోశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ శరత్‌చంద్ర, కౌన్సిలర్లు సామల శ్రీలత, బద్దం మమత, నల్లవెల్లి లక్ష్మీశేఖర్‌ము దిరాజ్, బి.హరిప్రసాద్‌రావు, జి. మహేశ్, ఎస్. సాయిరెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, ఎం. బాల్‌రెడ్డి, ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మహిపాల్, నాయకులు అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో...

పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీళ్ల పోశారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మెన్ రవీందర్‌రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని పోతుగల్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డ్రై డే సందర్భంగా మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, యాదయ్య, నర్సింలు, పెంటారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవ్‌రామ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నర్సింలు, చెన్నయ్య, నాయకులు చల్లా మాధవరెడ్డి, పీసరి వెంకట్‌రెడ్డి, తమ్మలి రవీందర్, కుమ్మరి వేణు, బర్ల యాదయ్య, మద్దూర్ మల్లేష్,దండు రాహుల్‌గుప్తా, ఆశ్వక్ అలీ, అశోక్, శ్రీనివాస్, యాదయ్య, బుచ్చయ్య,రవీందర్‌రెడ్డి, సత్తయ్య, నరేందర్, పెంటయ్య, నరేందర్, శ్రీనివాస్, సత్యం, కృష్ణ, శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆశోక్



సంస్కృతి టౌన్‌షిప్‌లో మొక్కలు నాటుతున్న కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు



మొక్కను నాటుతున్న జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి నవీన్ కుమార్ రెడ్డి

తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటడంలో లక్ష్యం చేరిన అధికారులు

**యాచారం ఆగస్టు9,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మొక్కలను పెంచడంలో హరితహారం కార్యక్రమం చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మొక్కలు నాటి కోట్ల రూపాయల ఖర్చు చేసి వాటి సంరక్షించడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా విధి నిర్వహణలో భాగంగా తాత్కాలికంగా మొక్కలు నాటి చేతులు దులుపుకుంటున్నారు. యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు గాను ఒకటి రెండు గ్రామపంచాయతీలలో మొక్కలు పచ్చదనం పరిశుభ్రత,ప్రభుత్వాలు మారిన



దమ్మాయిగూడలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

అధికారుల పనితీరు మారకపోవడం చాలా బాధాకరమం అంటున్నారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పని ద్వారా ఎన్నో పనులు జరుగుతున్న వాటికి అనుగుణంగా జరగడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామాలలో పచ్చదనం ఎంతో అవసరం సామాజిక స్పృహతో ప్రజలందరూ భాగస్వాములైనప్పడే గ్రామాలలో మొక్కలు చెట్లుగా మారి పచ్చని తోరణాలు అవుతాయని పెద్దలు సామాజిక కర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ లిక్కి సరితపాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఊరు పేరు చింతపట్ల సీతాఫల్ చెట్లకు పెట్టింది పేరుగా మారిం ది.మాల్,యాచారం కేంద్రంలో కూడా ఒక మోతాదుగా చెట్లు నాటినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. మిగతా గ్రామాలలో ఎక్కడ పచ్చదనం కనపించడం లేదని విపరీతంగా చెత్తాచెదారంతో ఉంటున్నాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే విధంగా పనులు చేయాలని బాధ్యతగా నడుచుకోవాలని గ్రామంలో ఎవరైనా చెట్టు నరికివేసిన మొక్కను తొలగించిన పశువులు,మేకలు మేసిన సంబంధించిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటేనే మొక్కలు చెట్లుగా మారుతాయని లేకుంటే వృధా అవుతుందని పేర్కొంటున్నారు. గ్రామకార్యదర్శులు ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది,ఏపిఓలు దృష్టి సారించి గ్రామాలను పచ్చ తోరణంగా చేసేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

ఘనంగా స్వచ్ఛదనం పచ్చదనం

**మేడ్చల్, ఆగస్టు 9. ప్రభాతవార్త** ఃగుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్‌వెజ్ మార్కెట్, పట్టణ ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి వినోద్, మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సరస్వతి మోహన్‌రెడ్డి, హంసరాణి కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, స్వయం సహాయక సంఘం సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

9ఎండిసి01ః గుండ్లపోచంపల్లిలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

## నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని రంగారెడ్డి జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణా రెడ్డి అన్నారు. వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణా రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నవీన్ కుమార్ రెడ్డిలు మండల పరిధిలోని పోల్కంపల్లి, నెర్రపల్లి గ్రామల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో ప్రతీ గ్రామపంచాయితీలో 6వేల మొక్కలకు తగ్గకుండా నాటాలని అధికారులకు ఆదేశించారు. అదేవిదంగా రైతులు తమ పంటపొలాల్లో ఆదాయాన్నిచ్చే పండ్లు, టేకు, మల్బరి, డ్రాగన్ ఫ్రూట్ తదితర మొక్కలు నాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటమ్మ, ఎంపిఓ లక్పతి నాయక్, ఏపిఓబి తిరుపతి చారి, ఈసి రవికుమార్, పంచాయితీ కార్యదర్శులు రాధ, వీణ తదితరులున్నారు.

## ఇబ్రహీంపట్నం రేంజ్ అటవి శాఖ ఆధ్వర్యంలో...

ఇబ్రహీంపట్నం రేంజ్ అటవి శాఖ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవం సందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం సాయిరాం నగర్ కాలనీలోని పార్కు స్థలంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ ఛైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, వైస్ ఛైర్‌సర్సెన్ బర్ల మంగ, కమీషనర్ రవీంద్ర సాగర్, అటవి శాఖ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటి రేంజ్ అధికారి కస్నా నాయర్ తదితరులున్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

**కీసర, ఆగస్టు9, ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని మేడ్చల్ నియోజకవర్గ దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో "స్వచ్ఛదనం= పచ్చదనం"లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు. పర్యటించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మొక్కలను పెంచడం మనందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. మీరు చదివిన పాఠశాలలో మీకు ఎప్పటికి గుర్తుకు ఉండేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. చెట్లతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగమణి, నాయకులు బాల్‌రెడ్డి, రాజు ముదిరాజు, ప్రభు, సంగయ్య హజర్, లక్ష్మీకళ, వడియాల వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో..

**కేశంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్వచ్ఛదనం పచ్చ దనంతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటుందని ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు అల్వాల ఇప్పలపల్లి కొండారెడ్డి పల్లి గ్రామాలలో ఎంపిడివో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనా న్నరు. అనంతరం ఆయన మాటాడుతూ వనమహోత్సవంలో భాగంగా ఇప్పటివరకు మండల పరిధిలో 6075 మొక్కలు నాటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కృష్ణయ్య ఏపివో అజీజ్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కీసర, ఆగస్టు9, ప్రభాతవార్తః** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్‌లో "డ్రైడే ఫ్రైడే" సందర్భంగా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలవలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఇళ్లలో వాడే కుండీలను నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు, టైర్‌లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులకు ఇళ్ల పరిసరాల్లో ఉంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగమణి, డిఈఓ విజయలక్ష్మీ, కౌన్సిలర్లు కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, సంపనబోలు స్వప్న హరిగౌడ్, వసుపతి రమేష్ గౌడ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.



కేశంపేటలో స్వచ్ఛదనం పచ్చదనం పాల్గొన్న అధికారులు

## ప్రార్థన మందిరాలు మానవుని సత్ప్రవర్తనకు దోహదం

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రార్థన మందిరాలు మానవుని సత్ప్రవర్తనకు దోహదపడుతాయని కాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల అధ్య క్షులు కావలి చంద్రశేఖర్ అన్నారు. షాబాద్ మండలంలోని ముద్దెంగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన జుమ్మా మసీద్‌ను శుక్రవారం ముస్లీం మత పెద్దలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో ముద్దెంగూడ మాజీ ఎంపీటీసీ సభ్యుడు కుమ్మరి చెన్నయ్య, ముస్లీం మత పెద్దలు మహ్మద్ ఖాజామియా పటేల్, ఆశ్వక్ అలీ, ఎండీ యూనిస్, మహ్మద్ అహ్మద్ జానీ, అబ్బాస్, అక్బర్, ముద్దెంగూడ మాజీ సర్పంచ్ జయమ్మ సుదర్శన్, రవీందర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి, కిషోర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరీశ్వర్, గ్రామ పెద్దలు పాపిరెడ్డి, డబ్బా నర్సింలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలి

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని ఎంఈవో శంకర్‌రాథోడ్ మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిర్మలాపూర్ ప్రాథమిక పాఠశాలలో 30మంది విద్యార్థులకు మాజీ సర్పం చ్ గోపాల్‌రెడ్డి స్కూల్ బ్యాగులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచిం చారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించా లన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉన్నారు.

# నూతన తహశీల్దార్‌కు సన్మానం

**కోట్‌పల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో ఇక్కడ విధులు నిర్వహించిన తహశీల్దార్ ఆశాజ్యోతి సంగారెడ్డికి బదిలీపై వెళ్ళడంతో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పని చేసిన శ్రీనివాస్ కోట్‌పల్లి తహశీల్దార్‌గా వచ్చారు. దింతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంజయ్య, పార్టీ నాయకులు శుక్రవారం నాడు కోట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు నర్సిం హారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, అనంత్‌రాంగౌడ్, వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, మాదవ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు,



ఆమనగల్లులో కొమరం భీం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## కాంగ్రెస్ హయాంలోనే ఆదివాసీలకు ఆత్మగౌరవం

**ఆమనగల్లు, ఆగస్టు 09, ప్రభాతవార్త:** ఆదివాసీల ఆత్మగౌరవం పెంపొందించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేస్తూ ఆదివాసీలకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని ఆయన కొనియాడారు. ప్రపంచ ఆదివాసీల దినోత్సవం పురస్కరించుకుని చెంచు సంఘం రాష్ట్ర నాయకులు మండ్లీ రాములు అధ్యక్షతన ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈసందర్భంగా లతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీల ఆత్మ గౌరం కోసం కొమరం భీం చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఠాకూర్ బాలాసింగ్, టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కేశవులు, తెల్లమళ్ళ జగన్, నిట్టనారాయణ, అప్పం శ్రీను, వస్పుల మానయ్య, గాజులు శ్రీను, ఎంగలి ప్రసాద్, కొప్పు రాఘవేందర్, మెకానిక్‌బాబా, కృష్ణనాయక్, ఖాదర్‌ఖాద్రి, ఖాదర్, కరీం, రహీమ్, మెకానిక్‌బాబా, లక్ష్మణ్, కాలె మల్లయ్య, జంతుక యాదయ్య, విజయ్, పర్వతాలు, శ్రీను తదితరులు ఉన్నారు.



## పోస్టర్ పాలసీపై అవగాహన సదస్సు

**తలకొండపల్లి, ఆగస్టు9, ప్రభాతవార్తః** తలకొండపల్లి గ్రామంలో పోస్టర్ పాలసీపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇటి పాలసీలు ఆక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పోస్టల్ బీమా పాలసీలు సుకన్య సమృద్ధి అకౌంట్స్ మరియు పిపిఎఫ్ అకౌంట్స్ గురించి అవగా హన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టల్ సబ్ డివిజ నల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ మరియు మెయిల్ ఒవర్సర్ వెం కటేష్ స్థానిక పంచాయతీ కార్యదరి ్శ సత్యం స్థానిక పోస్టుమాస్టర్ విష్ణుమూర్తి శివ వివిధ గ్రామాల పోస్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి

**తలకొండపల్లి, ఆగస్టు9, ప్రభాతవార్తః** రాంపూర్ గ్రామ పంచాయతీ హరిమోహన్ రెడ్డి సతీమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చిత్తనూరి శివయ్య కిడ్నీ వ్యాధితో నిపోవడం జరిగింది. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి 5000 ఆరి ్ధక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిసిబి మెబంర్ బాలాజీ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





నాగులకు పూజలు చేస్తున్న మహిళలు

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**షాబాద్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** షాబాద్ మండలంలోని తాళ్లపల్లి, షాబాద్, నాగరగూడ, సర్దార్‌నగర్, హైతాబాద్, బొబ్బిలిగామ, లింగారెడ్డిగూడ తదితర గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా మహిళలు జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని మహిళలు భక్తిశ్రద్దలతో నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో నిండిపోయింది. మహిళలు భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

**ఆమనగల్లులో..**



నాగదేవతకు పూజలు చేస్తున్న దృశ్యం

**ఆమనగల్లు, ఆగస్టు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో భక్తులు శుక్రవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పుట్టలకు పాలు పోసి నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో రద్దీగా దర్శనం ఇచ్చాయి. మండల పరిధిలోని అయ్యసాగరం అటవీ క్షేత్రంలోని శివాలయం, వీరభద్రస్వామి దేవాలయం, కూరగాయాల మార్కెట్‌లోని హనుమాన్‌దేవాలయం, అయ్యప్పకొండశివాలయం, మార్కేండేయ దేవాలయం, వేంకటగిరి దేవాలయం, కాటమయ్య దేవాలయం సమీపంలోని మైదాన ప్రాంతంలోని పుట్టల వద్ద మహిళా భక్తులు పాలు పోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**చౌడపూర్‌లో నాగదేవతలకు విశిష్ట పూజలు**



పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

**చౌడపూర్ ఆగస్టు9,ప్రభాతవార్త :** నాగుల చవితి పర్వదినం సందర్భంగా చౌడపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున నాగదేవతలకు అభిషేకాలు ,విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నాగ దేవతలను పూజిస్తూ పాముల పుట్ట దగ్గర పాలు పోశారు. చౌడపూర్ ,మందిపాల్, మరికల్,కొత్తపల్లి, చాకలపల్లి, లింగంపల్లి,పలు గ్రామాలలో నాగదేవతలకు పూజలు చేశారు.

## టిజిఎస్‌ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్ ప్రారంభం



టిజిఎస్‌ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**వికారాబాద్ రూరల్, ఆగస్టు9,ప్రభాతవార్త :** వికారాబాద్ పట్టణకేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో టిజిఎస్‌ఆర్‌టిసి మొబైల్ లాజిస్టిక్ కౌంటర్‌ను ఆర్‌టిసి అధికారులు శుక్రవారం నాడు ప్రారంభించారు. కౌంటర్ ఏజెంట్‌గా బి గోపాల్‌ను నియమించినట్లు రంగారెడ్డి మరియు నల్గొండ లాజిస్టిక్ అధికారి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు భాను ప్రసాద్ చంద్రయ్య తాండూర్ డిపో విశ్వనాథ్‌గౌడ్ పరిగి డిపో వసంత్ వికారాబాద్ డిపో బస్‌పాస్ ఇన్‌చార్జి గోపాల్ పరిగి పాయింట్ కంట్రోలర్ సులోచన పట్టణ వాసులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ చైర్లు బహూకరణ

**కేశంపేట, ఆగస్టు9,ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పట్టువానిగూడ గ్రామపంచాయతీలోగల దేవాలయం ప్రాంగణంలో గుడికి వచ్చే భక్తులు సేద తీరేందుకు భక్తుల సౌకర్యార్థం గుడి ప్రాంగణంలో సిమెంట్ చైర్లను ఏర్పాటు చేసిన జనసేన నాయకులు జరుపుల రాజు నాయక్ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసినందుకు రాజు నాయక్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జగన్ నాయక్ గ్రామస్తులు రవి శేఖర్ రెడ్యా నాయక్ శ్రీశైలం కంతు జంగా అవినాష్ నరసింహ మహేష్ లింగం వెంకటేష్ పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ ఒత్తిడితోనే నీటి విడుదల

**మర్కుక్, ఆగస్టు 9 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరు అందించాలని బిఆర్‌ఎస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం వల్లే ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేశారని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపోచమ్మ ప్రాజెక్టులో ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నేతలు, రైతులతో కలిసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లు రైతులకు ఎంతగానో మేలు చేకూరుస్తాయని తెలియక కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌ఎస్‌పై అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. రైతుల కోసం కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేసి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల పక్షాన బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దేవగనిక నాగరాజు, కనకయ్య, గంగిశెట్టి రవీందర్, అహ్మద్, స్వామి, చారి పాల్గొన్నారు.

**అక్టోబర్ 23,25 తేదీల్లో విండర్జీ ఇండియా**

విండ్ ఎనర్జీ సెక్టార్‌కు అంకితమైన ప్రధాన పరిశ్రమ ప్లాట్‌ఫారమ్ విండర్జీ ఇండియా అరవసారి 23,25 అక్టోబర్ వరకు దాని అపారమైన సామర్థ్యాన్ని లాభదాయకమైన అవకాశాలను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది.

# స్వచ్ఛదనం పచ్చదనంలో కానరాని పరిశుభ్రత

**ఫోటోలకు ఫోజులిస్తున్న అధికారులు**
**మీరు ఎక్కడని ప్రశిస్తున్న చెత్తకుప్పలు**
**ఎన్నిమార్లు చెప్పిన పట్టించుకునే నాధుడుకరవు**



మొయినాబాద్ మండలంలో వనమహోత్సవ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యాక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పంచాయితీ అధికారులు, కార్యాదర్శులు

**మొయినాబాద్, అగస్టు 9 : ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలో స్వచ్ఛదనం పచ్చదనం 75వ వన మహోత్సవం కార్యాక్రమం గత 4 రోజుల నుండి పెద్ద ఎత్తున అధికారులు మండలంలో నిర్వహిస్తున్నారు, శుక్రవారం చివరిరోజు మొయినాబాద్ మండలంలో పచ్చదనం స్వచ్ఛదనం కార్యాక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తు అధికారులు పోజులిస్తున్నారు, వారి పచ్చదనం స్వచ్ఛదనం, పరిశుభ్రత పర్యావరణం వారి పోటోలకు మాత్రమే పరిమితమైందని వారి వనమహోత్సవ కార్యాక్రమాన్ని చూసి చర్చించుకుంటున్నారు, మొయినాబాద్ మండలంలో ఎక్కడా కనిపించని పచ్చదనం, పరిశుభ్రత, స్వచ్ఛదనం, ప్రభుత్వ అధికార కార్యాక్రమాల్లో మొక్కలు నాటుతు పోటోలకు పోజులిస్తున్న అధికారులను చూసి సిగ్గుపడుతున్న చెత్త కుప్పలు, అధికారులు మీరు ఎక్కడా అంటు ప్రశ్నిస్తున్న చెత్తకుప్పలకు నేటికి సమాదనం ఇవ్వని అధికారులు, మొయినాబాద్ గ్రామ పంచాయితీలో ఉన్న సర్వెనెంబర్ 108లో మొయినాబాద్ నుండి శంషాబాద్ ఇంటర్‌నేషనల్ ఎయిర్పోట్ కు వెల్లేదారి, సురంగల్, శ్రీరామ్‌నగర్, వెంకటాపూర్ గ్రామాల ప్రధాన రహదారి, ఈ గ్రామాల నుండి నిత్యం విద్యార్థులు, చిరు ఉద్యోగులు, ప్రయాణికులు, రైతులు నిత్యం ప్రయాణిస్తుంటారు, ఈ దారిలో గుట్టలను తలపిస్తున్న చెత్తకుప్పను ఏవరు పట్టించుకోవడంలేదు, మండలంలోని హోటళ్ళు, చిక్కెన్ షాపులు, భిర్యాని హోటల్ లో మిగిలిన వ్యర్దాలను తెచ్చి ఇష్టానుసారంగా రోడ్ల పై అడ్డు అదుపులేకుండా విరజల్లుతుంటే అధికారులు మాత్రం మోద్దు నిద్రలో ఉన్నారు, నిత్యం ఆ చెత్త నుండి విషవాయువులు విరజిమ్ముతున్నాయి, చుట్టపక్కల నివసిస్తున్న కాలని ప్రజలు, గ్రామాల ప్రజలు, ప్రయాణికులు రోగాల భారినపడి, ప్రైవేటు ఆసుపత్రుల చుట్టు ప్రధక్షనలు చేస్తున్న దిస్థితి ఏర్పడింది, అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా పెడచెవున పెడుతున్నారు, అధికారులు చెత్త కుప్ప వైపు తోంగిచూడాలని, ఆ చెత్త కుప్పకు పరిష్కారమార్గం చూసే నాదుడులేడని, చెత్త కుప్పలు సిగ్గుపడుతు అధికారులను ప్రశ్నిస్తున్నాయి, అన్నితెలిసన అధికారులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే, అధికారులు, గ్రామ కార్యాదర్శులతో స్వచ్ఛదనం, పచ్చదనం పెరుతో ఆడంబరంగా సంబరాలు చేస్తు మొక్కలు నాటిన అధికారులకు మండలంలోని గ్రామపంచాయితీల్లో ఎక్కడ చెత్త ఉంది, ఎక్కడ పరిశుభ్రతలేదో తెలియాదా అంటు సామన్య ప్రజల ప్రశ్ననిస్తున్నారు, ప్రతి ఏటా రాష్ట్రంలో ఎర్పడి ప్రతి ప్రభుత్వం కోట్ల రూపాయలు కర్చుపెట్టి మొక్కలు నాటే కార్యాక్రమం నిర్వహిస్తారు, ఇది ప్రతి ప్రభుత్వానికి ఆనవాతీలా మారిందంటు ప్రజలు వాపోతున్నారు, ప్రయాణికులు, చుట్టపక్కల కాలనివాసులు, గత ప్రభుత్వం కోటి మొక్కల కార్యాక్రమం నిర్వహించి, వందల కోట్ల రూపాయలు దండుకున్నారు, గత ప్రభుత్వంలో నాటిన మొక్కలు ఏవి, ఎమాయ్యాయి, వాటి జాడ ఎక్కడా ఉందంటు ప్రశ్నిస్తున్నారు, ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి స్వచ్ఛదనం, పచ్చదనం పేరుతో తిరగి మరల మొక్కల నాటే కార్యక్రమం నిర్వహిస్తు తరిగి కోట్లరూపాయలు కర్చుచేస్తున్నా, ఎక్కడి చెత్త అక్కడే, ఎక్కడి మురుగు, పెట్టి అధికారులు మొక్కలు నాటాలి, పరిశుభ్రత పాటించాలంటు ప్రజలకు స్పిచ్‌లు దంచడం ఆపాలంటున్నారు, మొక్కలు నాటే ముందు, ఇక్కడ గ్రామాల్లో నిత్యం ఇళ్ళు, ఇళ్ళు దిరిగి ట్రాక్టర్‌లలో నింపుకోని పోయే చెత్తలకు పరిష్కార మార్గం చూస్తే బాగుంటుందంటున్నారు, మొక్కల కార్యాక్రమానికి కోట్లు కర్చుచేసే బదులు చెత్తకుప్పలను రిసైకిల్ చేస్తే ఎదావిదిగా, పచ్చదనం, పరిశుభ్రత, స్వచ్ఛదనం, పర్యావరణం, మొరుగుపడుతయాని, ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా మొయినాబాద్ సర్వెనెం 108లో చెత్తను వెంటనే అక్కడ నుంది తోలగించాలని ప్రయాణికులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,



మొయినాబాద్ మండలంలో పేరుకుపోయిన చెత్త



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## ఆదివాసి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కడ్తాల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** అడవులు సురక్షితంగా ఉన్నాయంటే అందులో ఆదివాసి కీలకపాత్ర అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కడ్తాల్ పట్టణ కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు తెలంగాణ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసుల పోరాట యోధుడు కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత యూపీఏ హయాంలో సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో అటవీ హక్కుల చట్టం ద్వారా ఆదివాసీలకు భూమి మీద హక్కు కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసులను సన్మానించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ప్రత్యేక అధికారి రామేశ్వరిదేవి, ఎంపిడిఓ సుజాత, పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలరాజు, సిఐ శివప్రసాద్, ఉపాధ్యాయులు, నాయకులు బిచ్చనాయక్, వేణుగోపాల్, శంకర్, శేఖర్‌గౌడ్, అశోక్, చందోజీ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి చేయూత

**కడ్తాల్,ఆగష్టు 09 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన తుప్పరి వెంకటయ్య నిర్మాణానికి కావలసిన 30 బస్తాల సిమెంట్‌ను రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ ట్రస్టు ఛైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ఆదేశాల మేరకు ట్రస్టు సభ్యులు తుప్పరి వెంకటయ్యకు అందజేశారు. రాబోయే కాలంలో కూడా మండల పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు మా సేవలు విస్తరించి మా వంతుగా సహాయం చేయడానికి సేవ చేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఛైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ సభ్యుల ద్వారా తెలిపారు. కార్యక్రమంలో మంగళపల్లి నరసింహ, రమేష్, కృష్ణ, పాండు, భీమన్‌పాండు, వెంకటేష్, అంజి, శ్రీకాంత్, సురేష్‌చందర్, శ్రీశైలం, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అలీమ్ కో క్యాంప్

**బొంరాస్‌పేట్,అగష్టు 9ప్రభాతవార్త** వికారాబాద్‌జిల్లా కేంద్రంలోని సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఎ) అద్వర్యంలో ప్రతి సంవత్సరం అగష్టు 27న నిర్వహించే ప్రత్యేక క్యాంపుకు ప్రతి పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గలిగిన అంగవైకల్యం,బుద్ధిమాంధ్యం,వినికిడి లోపం,మాట్లాడలేకపోవడం,అంధత్వం మొదలగు విద్యార్థులు ఎవరైనా సరే ఈ క్యాంపును వినియెగించుకోవాలని ఇంక్లూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్(ఐఈఆర్‌పీ)స్పెషల్ ఎడ్యూకేషన్ ఉపాధ్యాయులు వేణుగోపాల్ తెలిపారు.టేకుల గడ్డ తండా పాఠశాలను సందర్శించి ఇషాని నడవలేకపోవడంతో శ్వేత మాట్లాడలేకపోవడం మొదలగు ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను క్యాంపుకు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులకు క్యాంపు ద్వారా ట్రైసైకిల్ హియరింగ్ బర్డ్స్ స్పీకింగ్,లిజనింగ్ తదితర పరికారాలను అందజేస్తారని తెలిపారు.క్యాంపుకు వచ్చే తల్లిదండ్రులు విద్యార్థులు ఆదాయ ధృవపత్రం,అధార్‌కార్డ్ జిరాక్స్,డిసెబిలిటీ సర్టిఫికెట్,ఫోటోలు,ఎన్‌రోల్మెంట్ యుడిఐడి ధృవపత్రాలను స్క్రీనింగ్ టెస్ట్‌లో సమర్పించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్,అంగన్‌వాడీ టీచర్‌లు భాగ్యలక్ష్మి,ఆయా బుజ్జిభాయి,ఏజెన్సీ వర్కర్‌లు జెమినీ భాయి,తల్లిదండ్రులుసోమ్లా శాంతి తదితరులు ఉన్నారు.

## పోచారంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన చైర్మన్



**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 9, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో దాదాపు పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను చైర్మన్ బి. కొండల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. పోచారం నుండి సంస్కృతి టౌన్‌షిప్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన వారిలో చైర్మన్‌తో పాటు పి. వేమన రెడ్డి, ఏఈ. మహిపాల్, నాయకులు బి. జగన్‌మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో జెండా ఎగురవేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు

## ఘనంగా యువజన కాంగ్రెస్ దినోత్సవం

**ఆమనగల్లు, ఆగస్టు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసంధర్భంగా రాజీవ్ చౌరస్తా సమీపంలో యువజన కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈసంధర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో యువజన కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అనిల్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు వస్పుల శ్రీశైలం, సీనియర్ నాయకులు ఖాదర్, విజయ్, కొప్పు రాఘవేందర్, కరీం, గాజుల సురేష్, రహీం, రాగ్య, ఫిరోజ్, మహేశ్, అభినవ్‌రెడ్డి, దళపతి, కొండల్‌రెడ్డి, ఇమ్రాన్‌బాబా, వినోద్‌కుమార్, మహేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

**కొడంగల్‌లో..**




కస్తూర్బాగాంధీ పాఠశాలలో మొక్కలు నాటుతున్న జాతీయ కోఆర్డీనేటర్

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త** యువజన కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ కోఆర్డీనేటర్ కృష్ణంరాజు అద్వర్యంలో కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని గాంధీనగర్‌లో జెంఢాను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంతోమంది సామాన్య కుటుంబంలో పుట్టి యువజన కాంగ్రెస్ పార్టీతో అత్యున్నతమైన స్ధానం పొందడం జరిగిందన్నారు.యువజన కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం వల్ల రాష్ట్ర,జాతీయ స్ధాయిలో గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దేశంలో ఉన్నతమైన స్ధానంలో ఎంపీలు,ఎమ్మెల్యేలు ఉన్నతమైన పదవులు కూడా చేస్తున్నారని అన్నారు.అనంతరం విద్యార్థులకు సీ ్వట్లు పంచిపెట్టారు. అనంతరం కొడంగల్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎం.వెంకటేశం, సభ్యులు ఎస్.భాస్కర్,జూనియర్ కృష్ణంరాజు, జి.మల్లేష్,ఎం.రామకృష్ణ, ఎస్,హర్షవర్ధన్,ఎం,హరికృష్ణ,శ్రీకాంత్,జి.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను కలిసిన బీజేపీ నాయకులు

**కొడంగల్,అగష్టు 9ప్రభాతవార్త**

కొడంగల్ ఎస్సై ్గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకగా కలిశారు. శుక్రవారం స్ధానిక పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు చిట్లపల్లి కరాటే శ్రీనివాస్ నూతన ఎస్సై సత్యనారాయణను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా కొడంగల్ మండలంలోని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులను సమానంగా చూడాలని కోరారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు, తదితరులు

## ఉద్యోగికి నిబద్ధతతే... గుర్తింపు

**ఎంఈఓ శంకర్ రాథోడ్**

**షాద్‌నగర్, ఆగస్టు 9, (ప్రభాతవార్త) :** విధి నిర్వహణలో ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, ఉద్యోగి వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు అదే వస్తుందని ఫరూఖ్‌నగర్ ఎంఈఓ శంకర్‌రాథోడ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బదిలీ అవుతుండటంతో పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులు గీత, శ్రీదేవి, వందన, బుగ్గమ్మ, జ్యోతిలక్ష్మి, గీతమ్మలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ శంకర్‌రాథోడ్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగి జీవితంలో బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడికి బదిలీ అయిన అక్కడి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాడానికి కృషి చేస్తారని అన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు క్రమశిక్షణ అలవార్చుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన కృష్ణమ్మ, మాలతి, స్వప్న, రేణుక, ప్రవీణ్‌కుమార్‌లను గ్రామపెద్దలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి సాయిప్రసాద్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీశైలం, మాజీ సింగల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, సంజీవయాదవ్, మధుకర్‌గౌడ్, శ్రీశైలం, ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, ఉపాధ్యాయులు అర్జున, తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో స్వచ్ఛదనం.. పచ్చదనం



నాగారంలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,ఆగస్టు9,ప్రభాతవార్తః** "స్వచ్ఛదనం=పచ్ఛదనంలో భాగంగా ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ప్రైమరీ స్కూల్,అంగన్‌వాడీలను శుభ్రం చేయడంతో పాటు ఎండిపోయిన చెట్లను తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని,ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రౌండ్ వాటర్ స్పెషల్ ఆఫీసర్ రేవతి,కమీషనర్ రాజేంద్రకుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓను సన్మానించిన మాజీ ఎంపిటిసి



మండల ఎంపిడిఓ గ్యామాను సన్మానిస్తున్న మాజీ ఎంపిటిసి వెంకట్‌రెడ్డి

**కీసర,ఆగస్టు9,ప్రభాతవార్తః** ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా మండల ఎంపిడిఓ గ్యామాను బోగారం మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకుని ఎంపిడిఓ స్ధాయికి ఎదిగిన గ్యామాను సన్మానించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకుని మన ఎంపిడిఓగా ఉన్నత స్ధాయికి ఎదగాలని అన్నారు.భారత ప్రధాని మోడీ పేద కుటుంబంలో పుట్టిన గిరిజన బిడ్డ ద్రౌపతి ముర్మును దేశ రాష్ట్రపతిగా చేయడం జాతికి గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాస్,దుర్గం వేణుగోపాల్,నాగరాజు,జైపాల్ గోసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో స్వచ్ఛదనం-పచ్చదనం

**శామీర్‌పేట, ఆగస్టు 9, ప్రభాతవార్త** స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగ హకీంపేట్‌లో (9వవార్డులో) వనమహోత్సవాన్ని పురస్కరించుకుని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు మొక్కలను నాటారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 9వ వార్డులో హకీంపేట్ ఫేజ్-2 శివగణేశ్ కాలనీలో చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ సురేశ్, పలువురు కలిసి మొక్కలను నాటారు. ఆ తరువాత స్వచ్ఛదనం-పచ్ఛదనం, పరిశుభ్రత విషయాలపై ప్రజలకు సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావుతో పాటు కౌన్సిలర్ సురేశ్, వార్డు ఆఫీసర్ పురుషోత్తం, ప్రేమ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ స్వచ్ఛదనం-పచ్ఛదనం, వనమహోత్సవం సందర్భంగ 1వ వార్డులోనూ మొక్కలను నాటారు. కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వారధి వారి బృందంచే చెట్ల పరిరక్షణ,ప్రాధాన్యతపై పాటల రూపంలో చైతన్యపరిచారు. 4వ వార్డులో పార్కు స్థలంలో మొక్కలను నాటారు. పల్లవి ప్రోగ్రేసీవ్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది. దీనిలో కౌన్సిలర్లు ఎస్.మధుసూదన్‌రెడ్డి, బి.రాజుకుమార్‌యాదవ్, పలువురు పాల్గొన్నారు. తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో స్పెషల్ ఆఫీసర్ వీణ, కమిషనర్ వెంకటగోపాల్ పలువురు కౌన్సిలర్లు, మేనేజర్ శ్రవణ్‌కుమార్, డిఇ సునీత, పలువురు అధికారులు, సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లాల్‌గడిమలక్‌పేట్‌లో ..**

లాల్‌గడిమలక్‌పేట్‌లో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం సందర్భంగ వివిధ వార్డులలో, పాఠశాల ఆవరణలో పలువురు మొక్కలను నాటారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం ఘనంగ జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు, ఎంపిడిఓ మమతాబాయి, ఎంపిఓ వినూత్నరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.